ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888
ఎడిటర్; నాగేంద్ర సంపుటి : 01 | సంచిక : 264 | హైదరాబాద్ మంగళవారం 27-12 - 2024 పేజీలు : 4 | వెల రూ.6/-



# ఏపీకి వస్తున్న మోదీ

## పలు ప్రాజెక్టులకు శంకుస్థాపనలు

**కూటమి ప్రభుత్వ ఏర్పాటైన తర్వాత తొలి టూర్**
**ఏకంగా రూ.85 వేల**
**కోట్ల విలువైన ప్రాజెక్ట్ లకు శంకుస్థాపన**
**విశాఖ రైల్వే జోన్ భవన నిర్మాణానికి భూమి పూజ**
**పూడిమడకలో ఎన్టీపీసీకి ఏర్పాటునకు అంకురార్పణ**
**నక్కపల్లిలో స్టీట్ ప్లాంట్ కు శంకుస్థాపన**

**మోదీతో పాల్గొననున్న చంద్రబాబు, పవన్ కల్యాణ్**

వెలగపూడి : ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఒక్కసారి కూడా రాష్ట్రానికి రాలేదు. అధికారిక కార్యక్రమాల్లో పాల్గొన లేదు. 2లో



## జగన్ ప్రజాదర్బార్ వినతులు స్వీకరించిన మాజీ సీఎం

పులివెందులలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మూడవ రోజు ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని ఆయన క్యాంపు కార్యాలయంలో గురువారం నిర్వహించారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డిని కలిసేందుకు జిల్లా, నియోజకవర్గాల నుండి పలువురు నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరయ్యారు.



## పద్మావతి అమ్మవారిని దర్శించుకున్న సింధు దంపతులు

భారత స్టార్ బ్యాడ్మింటన్ ప్లేయర్ పీవీ సింధు తిరుపతిలోని తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శించుకున్నారు. ఇటీవలే సింధు వివాహం హైదరాబాద్‌కు చెందిన వెంకట దత్త సాయితో ఘనంగా జరిగిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో పెళ్లి తర్వాత కొత్త దపంతులు అమ్మవారి ఆశీస్సుల కోసం తిరుమతి వచ్చారు. 2లో




## మధ్య తరగతికి బిగ్ రిలీఫ్..

**ఆదాయం పన్ను శ్లాబ్‌ల్లో నిర్మలమ్మ మ్యాజిక్..**
**రూ.15 లక్షల వరకూ నో టాక్స్.. అయితే..?!**

ప్రతి ఆర్థిక సంవత్సరం బడ్జెట్‌ను ఫిబ్రవరిలో కేంద్ర ఆర్థిక మంత్రి ప్రవేశ పెడతారు. గతంలో ఫిబ్రవరి నెల చివరి రోజు సాయంత్రం ప్రవేశ పెడితే, తర్వాత మధ్యాహ్నానికి మార్చేశారు. ఇప్పుడు ఫిబ్రవరి ఒకటో తేదీ ఉదయం కేంద్ర ఆర్థిక మంత్రి బడ్జెట్ సమర్పిస్తున్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్ ప్రతిపాదనలపై కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఇప్పటికే కసరత్తు ప్రారంభించారు. 2లో



## ట్రూఅప్ చార్జీల కర్త, కర్మ, క్రియ అన్నీ జగనే: మంత్రి అచ్చెన్నాయుడు

ఏపీలో విద్యుత్ చార్జీల భారం
మోపారంటూ వైసీపీ నిరసనలు
విద్యుత్ చార్జీల పెరుగుదలకే జగనే
కారణమన్న అచ్చెన్నాయుడు
జగన్ చేసిన పాపాలు నేడు శాపాలుగా
మారాయని విమర్శలు

ఏపీలో కూటమి ప్రభుత్వం విద్యుత్ చార్జీలు పెంచుతూ, అధిక బిల్లులతో ప్రజల నెత్తిన భారం మోపుతోందని వైసీపీ నిరసనలు చేపడుతుండడం తెలిసిందే. దీనిపై మంత్రి అచ్చెన్నాయుడు స్పందించారు. 2లో



## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కన్నుమూత

తీవ్ర అనారోగ్యంతో ఢిల్లీ
ఎయిమ్స్ లో చేరిన మన్మోహన్ సింగ్
ఎమర్జెన్సీ విభాగంలో చికిత్స
పరిస్థితి విషమించి తుది
శ్వాస విడిచిన కాంగ్రెస్ సీనియర్ నేత

భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కన్నుమూశారు. తీవ్ర అనారోగ్యంతో ఇవాళ రాత్రి ఢిల్లీలోని ఎయిమ్స్ లో చేరిన ఆయన... పరిస్థితి విషమించడంతో తుది శ్వాస విడిచారు. మన్మోహన్ వయసు 92 సంవత్సరాలు.

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత అయిన మన్మోహన్ 2004 నుంచి 2014 వరకు పదేళ్ల పాటు ప్రధానమంత్రిగా వ్యవహరించి యూపీఏ-1, యూపీఏ-2 ప్రభుత్వాలను నడిపించారు. 2లో

## జగన్ ప్రజాదర్బార్: వినతులు స్వీకరించిన మాజీ సీఎం

పులివెందులలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మూడవ రోజు ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని ఆయన క్యాంపు కార్యాలయంలో గురువారం నిర్వహించారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డిని కలిసేందుకు జిల్లా, నియోజకవర్గాల నుండి పలువురు నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరయ్యారు.

ఈసందర్భంగా ఆయన అక్కడికి వచ్చిన నాయకులను, కార్యకర్తలను, అభిమానులను, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారు ఇచ్చిన వినతులను స్వీకరించి సమస్యల పరిష్కరణకు కృషి చేస్తామన్నారు. జగన్మోహన్ రెడ్డిని కలిసేందుకు వచ్చిన నాయకులను, కార్యకర్తలను, ప్రజలను అదుపు చేసేందుకు పోలీసులు బార్ కేడ్లు ఏర్పాటు చేసి క్యూ పద్ధతిలో లోపలికి పంపించారు.



## మధ్య తరగతికి బిగ్ రిలీఫ్..

**ఆదాయం పన్ను శ్లాబ్‌ల్లో నిర్మలమ్మ మ్యాజిక్..**

**రూ.15 లక్షల వరకూ నో టాక్స్.. అయితే..?!**

ప్రతి ఆర్థిక సంవత్సరం బడ్జెట్‌ను ఫిబ్రవరిలో కేంద్ర ఆర్థిక మంత్రి ప్రవేశ పెడతారు. గతంలో ఫిబ్రవరి నెల చివరి రోజు సాయంత్రం ప్రవేశ పెడితే, తర్వాత మధ్యాహ్నానికి మార్చేశారు. ఇప్పుడు ఫిబ్రవరి ఒకటో తేదీ ఉదయం కేంద్ర ఆర్థిక మంత్రి బడ్జెట్ సమర్పిస్తున్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్ ప్రతిపాదనలపై కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఇప్పటికే కసరత్తు ప్రారంభించారు. బడ్జెట్‌లో వేతన జీవుల నుంచి వ్యాపారులు, కార్పొరేట్ ఎగ్జిక్యూటివ్‌ల వరకూ ప్రతి ఒక్కరూ ఆదాయం పన్నులో మార్పులూ చేర్పులూ ఉంటాయా? అన్న కోణంలో చూస్తూ ఉంటారు. అయితే కేంద్ర ఆర్థిక మంత్రి 2025-26 ఆర్థిక సంవత్సరంలో పట్టణ ప్రాంతాల్లో నివసించే లక్షలాది మంది పన్ను చెల్లింపు దారులకు రిలీఫ్ కల్పించాలని నిర్మలా సీతారామన్ భావిస్తున్నారు. పట్టణాల్లో నివసించే వారికి రూ.15 లక్షల వరకూ పన్ను పరిధి నుంచి మినహాయింపు ఇచ్చే అవకాశం ఉంది. తద్వారా మధ్య తరగతి వర్గానికి ఉపశమనం కల్పించడంతోపాటు వస్తు వినియోగ వృద్ధిని ప్రోత్సహించే అవకాశాలు ఉన్నాయి. అయితే, ఇంటి అద్దెలు, పొదుపు పథకాల్లో మదుపునకు పన్ను మినహాయింపును రద్దు చేస్తూ 2020లో తీసుకొచ్చిన కొత్త ఆదాయం పన్ను విధానాన్ని ఎంచుకున్న వారికి మాత్రమే ఈ బెనిఫిట్లు లభిస్తాయి.

కొత్త ఆదాయం పన్ను విధానంలో రూ.3-15 లక్షల్లోపు ఆదాయం కల వారిపై 5-20 శాతం మధ్య పన్ను విధిస్తారు. అంత కంటే ఎక్కువ ఆదాయం ఉంటే 30 శాతం ఆదాయం చెల్లించాల్సి ఉంటుంది. రూ.3 లక్షల ఆదాయం వరకూ పన్ను రాయితీ, రూ.3-7 లక్షల్లోపు ఆదాయం కల వారు ఐదు శాతం, రూ. 7-10 లక్షల్లోపు 10 శాతం, రూ.10-12 లక్షల్లోపు ఆదాయం గల వారు 15 శాతం, రూ.12-15 లక్షల్లోపు ఆదాయం కల వారు 20 శాతం, రూ.15 లక్షలు, అంతకంటే ఎక్కువ ఆదాయం కల వారు 30 శాతం పన్ను చెల్లించాల్సి ఉంటుంది.భారత పన్ను చెల్లింపు దారులు రెండు వేర్వేరు ఆదాయం పన్ను విధానాల్లో తమకు ఇష్టమైన దాన్ని ఆప్ట్ చేసుకోవచ్చు. వారసత్వంగా వస్తున్న పాత ఆదాయం పన్ను విధానం ద్వారా ఇంటి అద్దెలు, ఇన్సూరెన్స్ ప్రీమియం చెల్లింపులు, నేషనల్ సేవింగ్స్ వంటి పొదుపు పథకాల్లో మదుపు, సొంతింటి రుణంపై వడ్డీ చెల్లింపు తదితర అంశాలపై పన్ను మినహాయింపు లభిస్తుంది. 2020లో తీసుకొచ్చిన కొత్త ఆదాయం పన్ను విధానంలో తక్కువ పన్ను రేట్లు ఉన్నా ప్రధాన మినహాయింపులకు అనుమతించడం లేదు. పన్ను తగ్గింపుతో చాలా మంది నూతన ఆదాయం పన్ను విధానాన్ని ఎంచుకుంటున్నారు.

ఎంత మేరకు ప్రభుత్వం మినహాయింపునిస్తుందన్న సంగతి ఫిబ్రవరి ఒకటో తేదీన బడ్జెట్ పార్లమెంటుకు సమర్పించిన తర్వాత తెలుస్తుంది. రూ.10 లక్షల ఆదాయంపై 30 శాతం పన్ను వసూలు చేస్తున్నారు. అధిక ధరలతోపాటు ద్రవ్యోల్బణానికి అనుగుణంగా వేతనాలు పెంచక పోవడంతో మధ్య తరగతి కుటుంబాలపై భారం పడుతోంది. ఇంటింటి బడ్జెట్లపై ప్రభావం పడుతున్న నేపథ్యంలో మధ్య తరగతి ప్రజల నుంచి కేంద్రంపై ఒత్తిడి పెరుగుతున్నది.

## డీఎంకేను గద్దె దింపే వరకూ చెప్పులు వేసుకోను..

## ఆరు కొరడా దెబ్బలు తింటా.. అన్నామలై..!

బీజేపీ తమిళనాడు శాఖ అధ్యక్షుడు కే అన్నామలై సంచలన వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం నుంచి రాష్ట్రంలోని డీఎంకే ప్రభుత్వాన్ని గద్దె దించే వరకూ పాద రక్షలు వాడబోనని శపథం చేశారు. అన్నామలై ప్రభుత్వ యూనివర్సిటీలో లైంగిక దాడి కేసులో ప్రభుత్వ వైఖరికి నిరసనగా ప్రతి శుక్రవారం తన ఇంటి ముందు ఆరు కొరడా దెబ్బలు తింటానని గురువారం మీడియాకు చెప్పారు. ఈ కేసులో బాధితురాలి పేరు, ఫోన్ నంబర్, వ్యక్తిగత వివరాలు వెల్లడించడం పట్ల మండి పడ్డారు.

'ఎఫ్ఐఆర్ పబ్లిక్ డొమైన్ ఎలా అయింది? ఎఫ్ఐఆర్ లీక్ చేయడం ద్వారా బాధితురాలి గుర్తింపును బహిర్గతం చేశారు. ఇది బాధితురాలి పట్ల ప్రభుత్వం, పోలీసుల వైఖరిని తెలియజేస్తున్నది. ఎఫ్ఐఆర్ లీక్ చేసినందుకు పోలీసులు, డీఎంకే సిగ్గు పడాలి. నిర్భయ నిధి ఎక్కడ. అన్నా యూనివర్సిటీ క్యాంపస్‌లో ఎందుకు సీసీటీవీ కెమెరా లేదు' అని అన్నామలై మండి పడ్డారు.

రాష్ట్ర న్యాయశాఖ మంత్రి ఎస్ రేగుపతిపై అన్నామలై ధ్వజమెత్తారు. మూడు నెలలుగా రాష్ట్రం ప్రశాంతంగా ఉందని, లండన్ నుంచి అన్నామలై రాకతోనే



రాష్ట్రంలో గందరగోళం నెలకొందని రాష్ట్ర మంత్రి రేగుపతి వ్యాఖ్యానించారు. ఇటువంటి మకిలి రాజకీయాలకు చరమ గీతం పాడతామన్నారు. వచ్చే 48 రోజుల పాటు ఉపవాస దీక్ష చేపడతామని అన్నామలై వెల్లడించారు. ఫిబ్రవరి రెండో వారం నుంచి ఆరు అరుపడాయి వీడు (మురుగన్) ను దర్శించుకుంటా. రాష్ట్రంలో పరిస్థితిపై మురుగన్‌కు ఫిర్యాదు చేస్తా' అని తెలిపారు

## లింగమనేని రమేశ్ కుమారుడి వివాహానికి సతీసమేతంగా హాజరైన సీఎం చంద్రబాబు



హైదరాబాదులో నేడు పలు వివాహాలకు హాజరైన సీఎం చంద్రబాబు

కొత్త దంపతులకు శ్రీనిష్, ఐశ్వర్యలకు ఆశీస్సులు

వివాహ వేడుకకు హాజరైన పవన్, అన్నా లెజినోవా

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఇవాళ హైదరాబాదులో పలు వివాహాలకు హాజరయ్యారు. మంత్రి టీజీ భరత్ కుమార్తె వివాహానికి హాజరైన సీఎం చంద్రబాబు... ప్రముఖ వ్యాపారవేత్త లింగమనేని రమేశ్ కుమారుడు శ్రీనిష్ పెళ్లిలోనూ సందడి చేశారు.



నూతన వధూవరులు ఐశ్వర్య, శ్రీనిష్ లకు ఆశీస్సులు అందజేశారు. ఈ పెళ్లికి తన అర్ధాంగి నారా భువనేశ్వరితో కలిసి వచ్చిన చంద్రబాబు... కొత్త దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు. కాగా, లింగమనేని రమేశ్ కుమారుడి వివాహానికి ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కూడా సతీసమేతంగా విచ్చేశారు. పవన్, అన్నా లెజినోవా దంపతులు నూతన వధూవరులకు దీవెనలు అందజేశారు. ఏపీ బీజేపీ చీఫ్, రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి కూడా ఈ పెళ్లి వేడుకలో దర్శనమిచ్చారు.

## ఎనిమిదో తేదిన ఎపికి ప్రధాని మోదీ

కూటమి ప్రభుత్వ ఏర్పాటైన తర్వాత తొలి టూర్

ఏకంగా రూ.85 వేల కోట్ల విలువైన ప్రాజెక్ట్ లకు శంకుస్థాపన

విశాఖ రైల్వే జోన్ భవన నిర్మాణానికి భూమి పూజ

పూడిమడకలో ఎన్టీపీసీకి ఏర్పాటునకు అంకురార్పణ

నక్కపల్లిలో స్టీట్ ప్లాంట్ కు శంకుస్థాపన

మోదీతో పాల్గొననున్న చంద్రబాబు, పవన్ కల్యాణ్

వెలగపూడి : ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఒక్కసారి కూడా రాష్ట్రానికి రాలేదు. అధికారిక కార్యక్రమాల్లో పాల్గొన లేదు. తాజాగా దానికి ముహూర్తం ఫిక్స్ అయింది. నరేంద్ర మోదీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యటన ఖరారైంది. వచ్చే ఏడాది అంటే 2025 జనవరి 8న ఏపీకి రానున్నారు.

**రూ.85 వేల కోట్ల ప్రాజెక్టులకు శంకుస్థాపన**

ఉత్తరాంధ్రలో పర్యటించనున్న మోదీ పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయనున్నారు. ఈ పర్యటనలో రూ.85 వేల కోట్ల విలువైన పనులకు భూమి పూజ చేయనున్నారు. విశాఖ రైల్వే జోన్‌తో సహా అనకాపల్లి జిల్లా పూడిమడకలో ఎన్టీపీసీకి శంకుస్థాపన చేయనున్నారు. దీంతో పాటు నక్కపల్లిలో మిట్టల్ స్టీల్ ప్లాంట్, ఏపీ జెన్కో గ్రీన్ హైడ్రోజన్ హబ్‌తో సహా మరెన్నో తదితర నిర్మాణాలకు శంకుస్థాపన చేస్తారు.

ఈ ప్రాజెక్టుల ఎంతో మంది ఉపాధి అవకాశాలు పొందనున్నారు. దీని ద్వారా దాదాపు 25 వేల మందికి ప్రత్యక్షంగానూ, మరో 40 వేల మందికి పరోక్షంగానూ ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. దీనికోసం రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లను చేస్తోంది. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక తొలిసారి మోదీ రాష్ట్రానికి రానుండటంతో మంత్రి నారా లోకేష్ సహా ఎంపీ సీఎం రమేశ్ దగ్గరుండి ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

జనవరి 8న జరగబోయే ఈ కార్యక్రమంలో ప్రధానితో పాటు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, కేంద్ర మంత్రులు, రాష్ట్ర మంత్రులు పాల్గొననున్నారు. ఇదిలా ఉంటే వాస్తవానికి ప్రధాని మోదీ నవంబర్‌లోనే రాష్ట్ర పర్యటనకు వచ్చి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయాల్సి ఉంది. దాని కోసం నవంబర్‌లో షెడ్యూల్ కూడా ఫిక్స్ అయింది.కానీ అప్పుడు తుపాను రావడంతో ఆయన పర్యటన రద్దయింది. ఆ తర్వాత నవంబర్ 29కి వాయిదా పడింది. అప్పటికీ తుపాను ప్రభావం ఉండటంతో రెండోసారి కూడా వాయిదా పడింది. ఇప్పుడు మళ్లీ జనవరి 8న ప్రధాని మోదీ పర్యటన ఖరారైంది.

## పద్మావతి అమ్మవారిని దర్శించుకున్న సింధు దంపతులు

భారత స్టార్ బ్యాడ్మింటన్ ప్లేయర్ పీవీ సింధు తిరుపతిలోని తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శించుకున్నారు. ఇటీవలే సింధు వివాహం హైదరాబాద్‌కు చెందిన వెంకట దత్త సాయితో ఘనంగా జరిగిన విషయం తెలిసిందే.ఈ నేపథ్యంలో పెళ్లి తర్వాత కొత్త దపంతులు అమ్మవారి ఆశీస్సుల కోసం తిరుమతి వచ్చారు. కుటుంబ సభ్యులతో కలిసి సింధు-దత్త సాయి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనానంతరం వేద పండితులు ఆశీర్వచనం చేశారు. అనంతరం అమ్మవారి చిత్రపటం, తీర్థప్రసాదాలు అందజేశారు. అమ్మవారిని దర్శించుకోవడం సంతోషంగా ఉందని.. పెళ్లి తర్వాత అమ్మ ఆశీస్సుల కోసం వచ్చినట్లు సింధు తెలిపారు.

## ట్రూఅప్ చార్జీల కర్త, కర్మ, క్రియ అన్నీ జగనే: మంత్రి అచ్చెన్నాయుడు

ఏపీలో విద్యుత్ చార్జీల భారం మోపారంటూ వైసీపీ నిరసనలు

విద్యుత్ చార్జీల పెరుగుదలకే జగనే కారణమన్న అచ్చెన్నాయుడు

జగన్ చేసిన పాపాలు నేడు శాపాలుగా మారాయని విమర్శలు

ఏపీలో కూటమి ప్రభుత్వం విద్యుత్ చార్జీలు పెంచుతూ, అధిక బిల్లులతో ప్రజల నెత్తిన భారం మోపుతోందని వైసీపీ నిరసనలు చేపడుతుండడం తెలిసిందే. దీనిపై మంత్రి అచ్చెన్నాయుడు స్పందించారు.

రాష్ట్రంలో కరెంటు ట్రూఅప్ చార్జీల కర్త, కర్మ, క్రియ అన్నీ జగనే అని ఆరోపించారు. విద్యుత్ చార్జీల పెరుగుదలకే జగనే కారణమని స్పష్టం చేశారు. జగన్ గత ఐదేళ్ల పాలనలో విద్యుత్ వ్యవస్థను నిర్వీర్యం చేశారని మండిపడ్డారు.

నాడు ప్రజలపై విద్యుత్ చార్జీల భారం మోపి... నేడు ధర్నాలు, ర్యాలీలు చేయడం సిగ్గుచేటని అచ్చెన్నాయుడు విమర్శించారు. యూనిట్ విద్యుత్ రూ.5కే వస్తున్నా జగన్ కొనలేదని, కమీషన్లకు కక్కుర్తిపడి యూనిట్ విద్యుత్ రూ.8కి కొన్నారని వివరించారు. జగన్ చేసిన పాపాలు నేడు శాపాలుగా మారాయని అన్నారు.

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కన్నుమూత

తీవ్ర అనారోగ్యంతో ఢిల్లీ ఎయిమ్స్ లో చేరిన మన్మోహన్ సింగ్

ఎమర్జెన్సీ విభాగంలో చికిత్స

పరిస్థితి విషమించి తుది శ్వాస విడిచిన కాంగ్రెస్ సీనియర్ నేత

భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కన్నుమూశారు. తీవ్ర అనారోగ్యంతో ఇవాళ రాత్రి ఢిల్లీలోని ఎయిమ్స్ లో చేరిన ఆయన... పరిస్థితి విషమించడంతో తుది శ్వాస విడిచారు. మన్మోహన్ వయసు 92 సంవత్సరాలు.

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత అయిన మన్మోహన్ 2004 నుంచి 2014 వరకు పదేళ్ల పాటు ప్రధానమంత్రిగా వ్యవహరించి యూపీఏ-1, యూపీఏ-2 ప్రభుత్వాలను నడిపించారు. 13వ భారత ప్రధానిగా వ్యవహరించిన మన్మోహన్ సింగ్... దేశంలోని గొప్ప ఆర్థికవేత్తల్లో ఒకరిగా పేరుపొందారు. దేశంలో అనేక ఆర్థిక సంస్థరణల రూపకర్తగా గుర్తింపు తెచ్చుకున్నారు. 1982-85 మధ్య కాలంలో ఆయన రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) గవర్నర్ గా వ్యవహరించారు. ప్రధాని పీఠాన్ని అధిష్ఠించిన తొలి హిందూయేతర వ్యక్తి మన్మోహన్ సింగ్. 33 ఏళ్ల పాటు రాజ్యసభ సభ్యుడిగా కొనసాగిన మన్మోహన్ సింగ్... 1998-2004 మధ్య రాజ్యసభలో విపక్ష నేతగా ఉన్నారు.

1991-96 మధ్య పీవీ నరసింహారావు హయాంలో ఆర్థికమంత్రిగా పనిచేశారు. అనేక సంస్కరణలతో (ఎల్.పి.జి) దేశ పురోగతికి బాటలు పరిచారు. 1993, 94లో ఉత్తమ ఆర్థికమంత్రిగా యూరోమనీ అవార్డు అందుకున్నారు. 2010లో ఆయనను వరల్డ్ స్టేట్స్ మన్ అవార్డు వరించింది. మన్మోహన్ యూజీసీ చైర్మన్ గానూ వ్యవహరించారు. ప్రపంచ ప్రఖ్యాత ఫోర్బ్స్ మ్యాగజైన్ అత్యంత శక్తిమంతుల జాబితాలో మన్మోహన్ కు స్థానం లభించడం విశేషం. తన సుదీర్ఘమైన కెరీర్లో ప్రణాళిక సంఘం డిప్యూటీ చైర్మన్ గానూ సేవలు అందించారు. ఆయనకు 1987లో పద్మవిభూషణ్ ప్రదానం చేశారు. 2017లో ఆయన ఇందిరాగాంధీ బహుమతి అందుకున్నారు.మన్మోహన్ సింగ్ దేశ విభజనకు ముందు పాకిస్థాన్ లో 1932 సెప్టెంబరు 26న జన్మించారు. విభజన సమయంలో ఆయన కుటుంబం భారత్ కు వచ్చేసింది. మన్మోహన్ సింగ్ కు భార్య గురుశరణ్ కౌర్, ముగ్గురు కుమార్తెలు (ఉపీందర్, దమన్, అమృత్ సింగ్) ఉన్నారు.

# జిల్లాలో ఉద్యాన పంటల సాగు పెంచేందుకు చర్యలు తీసుకోవాలి

## జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**కర్నూలు, డిసెంబరు 26 (రిపబ్లిక్ న్యూస్) ::**

జిల్లాలో మల్లె, జామ, బత్తాయి, మునగ లాంటి ఉద్యాన పంటల సాగు మరింత పెరిగే విధంగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు.

గురువారం గూడూరు మండలం కె.నాగలాపురం గ్రామంలో ఉపాధి హామీ పథకం – హార్టికల్చర్ ప్లాంటేషన్ కార్యక్రమం కింద చేపట్టిన మల్లె, జామ తోటలను కలెక్టర్ పరిశీలించారు..

ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ నగరానికి దగ్గర్లో ఉన్న గ్రామాల్లో రైతులతో కనీసం వంద ఎకరాలలో మల్లె సాగు చేయించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు..అదే విధంగా బత్తాయి, మామిడి, జామ లాంటి పండ్ల తోటలు పెంపకం చేపట్టేలా రైతులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని కలెక్టర్ డ్వామా పిడిని ఆదేశించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ గూడూరు మండలం కె.నాగలాపురం గ్రామంలో ఉపాధి హామీ పథకం హార్టికల్చర్ ప్లాంటేషన్ కింద చేపట్టిన మల్లె, జామ తోటల రైతులు పండిస్తున్న శ్రీనివాసులు, సుంకన్న అనే రైతులతో మాట్లాడారు. ఎన్ని ఎకరాల్లో మల్లె తోటను సాగు చేస్తున్నారు ? మల్లె మొక్కలను ఎక్కడి నుంచి తెచ్చుకున్నారు ? రోజు ఎన్ని కేజీల వరకు మల్లెపూల దిగుబడి వస్తుంది ? కిలో ఎంత ధరకు అమ్ముతున్నారు ? సంవత్సరం ఆదాయం ఎంత వరకు వస్తుంది ? పెట్టుబడి ఎంత మేరకు ఖర్చు అవుతుంది అని కలెక్టర్ రైతు శ్రీనివాసులు ను అడిగి తెలుసుకున్నారు.. ఎకరా భూమిలో మల్లె వేశామని, 1600 మొక్కలు రామేశ్వరం నుండి తెప్పించుకున్నామని, రోజు 70 నుంచి 80 కేజీల వరకు మల్లె పంట వస్తుందని, కేజి రూ.150/- వరకు విక్రయిస్తున్నామని, స్థానిక మార్కెట్ లో విక్రయించడంతో పాటు



హైదరాబాద్, బెంగళూరుకు కూడా తరలించడం జరుగుతుందని, 0మల్లె పంట ద్వారా సంవత్సరానికి ఖర్చులు పోగా సుమారుగా 2 లక్షల వరకు ఆదాయం వస్తుందని రైతు శ్రీనివాసులు కలెక్టర్ కు వివరించారు.

జామ పంటను పండిస్తున్న సుంకన్న అనే రైతు మాట్లాడుతూ, జామ తోటలో ఎకరాకు సుమారుగా 300 బాక్సులు వరకు పంట దిగుబడి వస్తుందని, బాక్స్ లో 15 కేజీ ల వరకు జామ ఉంటుందని, కాలానుగుణంగా ప్రతి బాక్స్ ను 150 నుండి 300 రూపాయల వరకు విక్రయించడం జరుగుతుందని, వీటి ద్వారా సంవత్సరానికి 60 నుండి 70 వేల వరకు ఆదాయం వస్తుందని కలెక్టర్ కి వివరించారు.

జిల్లా కలెక్టర్ వెంట డ్వామా పిడి వెంకట రమణయ్య, డిపిఓ భాస్కర్, గూడూరు తహశీల్దార్ రామాంజనేయులు,ఎంపిడిఓ శివనాగప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలి**

**కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్**

**ఏ బ్యాంకు వారు బ్యాంకు ఖాతాలకు సంబంధించిన ఓటిపిలు అడగరు**

**నకిలీ లోన్ యాప్స్ లలో రుణాలు తీసుకోకూడదు**

**పెట్టుబడులు పెడితే అధిక మొత్తంలో డబ్బులు రెట్టింపు అవుతాయనే సైబర్ నేరగాళ్ళ మాటలు నమ్మకూడదు**

**ఎలాంటి ధృవపత్రాలు లేకుండా డబ్బులు ఇస్తామంటే అనుమానించాలి**



**నంద్యాల క్రైం, డిసెంబర్ 26, (రిపబ్లిక్ న్యూస్):**

సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, జాగ్రత్తలు తీసుకోవాలని కర్నూలు రేంజ్ లోని ( కర్నూలు, నంద్యాల, కడప, అన్నమయ్య ) నాలుగు జిల్లాల ప్రజలకు కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ శ్రీ కోయ ప్రవీణ్ తెలిపారు. ఏ బ్యాంకు వారు కూడా ఓటిపిలు అడగరన్నారు. తెలియని వ్యక్తులు ఎవరు అడిగినా కూడా చెప్పకూడదన్నారు.

ఎవ్వరికి షేర్ చేయకూడదన్నారు. తెలియని లింకులు క్లిక్ చేయకూడదన్నారు. డిజిటల్ అరెస్ట్ లు అనేవి ఏమి లేవన్నారు. అవన్నీ సైబర్ నేరగాళ్ళు చేసే మోసాలన్నారు. అన్ లైన్ లో పెట్టుబడులు పెడితే అధిక మొత్తంలో డబ్బులు రెట్టింపు అవుతాయనే సైబర్ నేరగాళ్ళ మాటలు నమ్మి ప్రజలు మోసపోకూడదన్నారు. నకిలీ లోన్ యాప్స్ లో రుణాలు తీసుకోకూడదన్నారు. సులభంగా లోన్ పొందవచ్చని సామాజిక మాధ్యమాల ద్వారా లింకులు పంపుతారు, ఫోన్లు చేస్తారన్నారు. బ్యాక్ గ్రౌండ్ వెరఫికేషన్ లేకుండా, ఎలాంటి ధ్రువపత్రాలు లేకుండానే లోన్ ఇస్తామంటే అనుమానించాలన్నారు. మీకు తక్కువ మొత్తం లోన్ ఇచ్చి, భారీ మొత్తం తిరిగి చెల్లించమంటారు. లేకపోతే, మీ గాలరీ లోని ఫోటోలు అశ్లీలంగా మార్ఫింగ్ చేసి, మీ ఫోన్ లోని బంధువులకూ, స్నేహితులకు పంపుతామని బెదిరిస్తారు. ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే బాధిత ప్రజలు వెంటనే డయల్ 1930 కి ఫోన్ చేసి సమాచారం అందించాలన్నారు. నేషనల్ సైబర్ క్రైమ్ పోర్టల్ లో ఫిర్యాదు చేయాలన్నారు.

# భారత వ్యవసాయ పరిశోధన సంస్థ డైరెక్టర్ పదవిలో తొలిసారిగా తెలుగు వ్యక్తి

ఐఏఆర్ఐ డైరెక్టర్ గా
చెరుకుమల్లి శ్రీనివాసరావు నియామకం
నేడు బాధ్యతలు చేపట్టిన శ్రీనివాసరావు
చెరుకుమల్లి శ్రీనివాసరావు స్వస్థలం
ఉమ్మడి కృష్ణా జిల్లా అనిగండ్లపాడు
గ్రామం




భారత వ్యవసాయ రంగ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న కేంద్ర ప్రభుత్వం రంగ సంస్థ భారత వ్యవసాయ పరిశోధన సంస్థ (%×ూ=×%) డైరెక్టర్ గా తొలిసారి ఓ తెలుగు వ్యక్తి నియమితులయ్యారు.

ఐఏఆర్ఐ డైరెక్టర్ గా డాక్టర్ చెరుకుమల్లి శ్రీనివాసరావు నేడు ఢిల్లీలో బాధ్యతలు చేపట్టారు. చెరుకుమల్లి శ్రీనివాసరావు స్వస్థలం ఉమ్మడి కృష్ణా జిల్లా అనిగండ్లపాడు గ్రామం. ఆయన 1965 అక్టోబరు 4న జన్మించారు. బాపట్ల అగ్రికల్చర్ కాలేజీలో బీఎస్సీ పూర్తి చేశారు. ఢిల్లీలో అగ్రికల్చరల్ ఎమ్మెస్సీ, పీహెచ్ డీ పూర్తి చేశారు. ఉన్నత విద్యాభ్యాసం అనంతరం పలు పరిశోధన సంస్థల్లో వివిధ హెూదాల్లో పనిచేశారు. ప్రస్తుతం ఆయన నేషనల్ అకాడమీ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ మేనేజ్ మెంట్ (నార్మ్) డైరెక్టర్ గా ఉన్నారు.

# ఎన్.పిఎస్.ఎస్ యాప్ ద్వారా చీడపీడల నివారణకు సూచనలు.ఏవో పవన్ కుమార్..



రైతులకు చీడ పీడల నివారణకు సూచనలు ఇస్తున్న ఏవో

**వెలుగోడు, డిసెంబర్ 26 రిపబ్లిక్ న్యూస్**

వెలుగోడు గ్రామం నందు ఎన్.పిఎస్ఎస్– నేషనల్ పెస్ట్ సర్వలెన్స్ సిస్టం యాప్ ద్వారా క్షేత్రస్థాయిలో పంటకు ఆశించిన చీడ పురుగుల నివారణకు సూచనలు సలహాలను రైతులకు ఏఓ పవన్ కుమార్ ఇవ్వడం జరిగింది .ఆయన మాట్లాడుతూ ఎన్ పి ఎస్ ఎస్ యాప్ ద్వారా వ్యవసాయ శాఖ వారు పైరులు ఆశించిన పురుగులు, తెగుళ్లను యాప్ ద్వారా నమోదు చేస్తే ఆ గ్రామ ప్రజలకు పంటలను ఆశించిన పురుగ, తెగుళ్లపైన యాజమాన్య పద్ధతులను రైతులకు అందుతాయని తెలిపారు.రైతు సేవా సిబ్బంది ఎన్ పి ఎస్ ఎస్ యాప్ ద్వారా పంటలకు ఆశించిన చీడపురుగుల వివరాలు నమోదు చేయాలని ఏవో ఆదేశించారు.ఈ కార్యక్రమంలోఅంజిత్ కుమార్ రెడ్డి రైతు సేవ కేంద్రం సిబ్బంది నాగమణి పలువురు రైతులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు



**మహానంది,డిసెంబర్ 26,(రిపబ్లిక్ న్యూస్)**

శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీసులు కృషి చేయాలని డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మహానంది పోలీస్ స్టేషన్‌లో గురువారం రికార్డుల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై రామ్మోహన్ రెడ్డి, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఆయన మాట్లాడుతూ.. మహానంది క్షేత్రానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. ఆలయ పరిధిలో ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా రికార్డులు పరిశీలించి ఎస్ఐ రామ్మోహన్ రెడ్డితో పలు అంశాలపై చర్చించారు.




# నేడు మహానంది కి పోస్టుమాస్టర్ జనరల్



**మహానంది, డిసెంబరు26, (రిపబ్లిక్ న్యూస్).**

నేడు మహానందీశ్వర స్వామివారి దర్శనానికి కర్నూలు రీజన్ పోస్టుమాస్టర్ జనరల్ వెన్న ఉపేంద్ర వస్తున్నట్లు నంద్యాల సబ్ డివిజన్ ఏ ఎస్ పి సత్యనారాయణ గురువారం తెలిపారు. మహానందీశ్వర స్వామివారి దర్శనం అనంతరం మహానంది గ్రామంలో పోస్టల్ శాఖ అందిస్తున్న వివిధ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఈ సదస్సుకు గ్రామస్తులు అధికసంఖ్యలో హాజరు కావాలని కోరారు.